315642

Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 12-1-43 * No. 252

అమెరికా పదివేలకోట్ల డాలర్ల బడ్జెటు : యుద్ధమునకు జాతీయసంపద పూర్తివినియోగం : రూజ్‌వెల్టు సందేశం

చిల్లర నాణెములు

అవసరంకంటె ఎక్కువ నిలువచేయుట నేరము

ఇండియా ప్రభుత్వప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11:—

స్వంత ఉపయోగముకు గాని, వ్యాపార అవసరమునకు గాని కావలసిన దానికంటె ఎక్కువగా చిల్లర నాణెములను దాచిపెట్టుకొనే వారిమీదను ఆ నాణెములను ఎక్కువ పైకంతీసుకొని అమ్మేవారిమీదను దేశరక్షణ నిబంధన 90 (2) క్రింద తేబడు కేసులను త్వరలో విచారణచేసి శిక్షలు విధించటానికి అధికార మొసగుచూ ఇండియా గెజిటులో ఒక ప్రకటన గావింపబడెను. అట్టి నేరస్థులను పట్టిచ్చేవారికి బహుమతులు కూడా యివ్వబడునని ఆ ప్రకటన తెలుపుచున్నది.

(అ. ప్రె.)

కైరవానులో నాజీ కేంద్రం నాశనం

తీరప్రదేశాలందు అనేకవాహనాలు కూలుట

లండను, జనవరి 11:—

ఉత్తరాఫ్రికా మిత్రమండలి కేంద్రమునుండి యిట్లు ప్రకటించబడెను:— కైరవానునందు జర్మను కేంద్రస్థానము పూర్తిగ నాశనం చేయబడెను. ఒక్క అమెరికను ఫైటరువిమానం ఒకేబాంబు సూటిగ భవనంపై వేసెను

కైరో, జనవరి 11:—

రాయలువిమానాలు టునీషియా, త్రిపోలిటానా సముద్రతీరపురోడుపై మోటారుబండ్లపై బాంబులువేసి చాలనష్టం కలిగించినవి. సకవచమోటారులు తరుచు గస్తి తిరుగుచున్నవి. విమానాలు పైన తిరుగుచు శత్రువాహనాలను నాశనం చేస్తూవుండగా అధికారుల ప్రకటనలయందు "చెప్పదగ్గదేమీ లేదు." అని తరుచు వ్రాస్తూ వుంటే అర్థంలేనిమాటగా కనబడుతుంది. అంటే భీషణయుద్ధం జరుగలేదని ఆమాట కర్థంగాని యుద్ధరంగాల్లో యెక్కడ ఏపని జరుగలేదనికాదు.

1500 మైళ్లు దూరం నుండి ఆయుధ పరికరాలు వస్తున్నవి. నిన్న పైరూటు ప్రాంతాన సాయుధ మోటారులు గస్తీ తిరిగినవి.

గేబ్సు రేవునందు రైల్వేపయిని, చమురు టాంకులపైని మిత్రవిమానాలు బాంబులు వేసినవి.

ఆహారపదార్థాల సమస్య

సరకులను కొని నిలువజేయ ఇండియా ప్రభుత్వం ఉద్దేశం

ఉత్పత్తిని అధికముచేయు ఉద్యమ ఫలితాలు

(మా ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, జనవరి 11:—

గత వారాంతమున యిండియాలోని ప్రజల కందరికిని ఆహారపదార్థములను సమకూర్చుటను గురించి ఇచ్చట అధికారవర్గము వారు చర్చలను జరిపిరి. ఈ చర్చలలో బొంబాయిగవర్నరు అధికముగా పాల్గొనెను. ఈ చర్చలఫలితముగా తాత్కాలికముగా కొన్ని నిర్ణయములు చేయబడెను. ఇటుపైని దేశములో పడిదుడుకులు కలిగినయెడల అపుడు ప్రజలకు ఆహారపదార్థముల లోటు కలుగకుండ చేయుటకు యీపదార్థముల నన్నిటిని మిక్కిలివిస్తారముగా కొని నిలువచేయుటకు ఇండియాదొరతనమువారు నిశ్చయించినట్లు తెలిసినది.

రేవనింగు ఏర్పాటులు

అవసరమైన అన్నితావులలోను రేవనింగును ఏర్పరుచుటను గురించిగూడ ఇండియాదొరతనమువారు ఆలోచించుచున్నారు. ఇండోరు మొదలైన ప్రాంతములలో అమలు నందుంచబడిన రేవనింగు ఏర్పాటులు ఏవిధంగా పనిచేయుచున్నది యను తెలుసుకొనుటకు యిండియాదొరతనమువారి ఆర్థిక సలహాదారుడు గ్రిగరీగారు త్వరలోనే దేశమునందంతటను సంచారము చేసెదరు.

పంజాబునుండి గోదుమల సప్లయి

గోదుమలు తక్కువగానున్న ప్రాంతములకు వాటిని సప్లయిచేయుటకు కావలసిన గోదుమలన్నిటిని తాను తన రాష్ట్రమునుండి సమకూర్చెద నని పంజాబు గవర్నరు ఇండియాదొరతనమునకువాగ్దానము చేసినట్లు తెలియుచున్నది. ఇపుడు పంజాబు ప్రభుత్వమువారు పంజాబులో గోదుమలను కొనుచున్నారు గాని యిది విస్తారముగా దొరకుటలేదు. అవసరమైనచో ధరను హెచ్చించియైనను పంజాబులో గోదుమలను కొనుటకిపుడు స్థానికోద్యోగులకు అధికారమియ్యబడును. యితర యేర్పాటులు కూడా చేయబడును. గోదుమలను విస్తారముగా వెంటనే బొంబాయికి పంపుటకు యిండియా దొరతనమువారు ప్రత్యేకముగా యేర్పాటులను చేయుచున్నారు. ఇప్పుడు దేశములో నిలువచేయబడిన తినుబండారపు ధాన్యముల మొత్తములు దేశరక్షణ పైని కాది దళములకు 1943 ఏప్రిలు నెలవరకును సరిపోవును.

సింహళమునకు ఎగుమతులు

సింహళమునకిపుడు మదరాసు ప్రెసిడెన్సీనుండి బియ్యము ఎగుమతి చేయబడుచున్నది గాని యిటుపైని సింహళమునకు బియ్యమును పంపుటకు వీలుండదు. సింహళమునకు కావలసిన గోదుమలకు ఆదేశమువారు ఆస్ట్రేలియాదేశముమీదనే ఆధారపడి యుండవలెను. ఇప్పుడు సింహళమునకు పంపబడుచున్న బట్టలలో మూడవవంతుమాత్రమే యిటుపైని పంపబడును. తక్కిన బట్టలన్నియును మదరాసు ప్రెసిడెన్సీలోని ప్రజలకే కావలసి యున్నవి.

"చాలచోట్ల వర్తకులును వ్యవసాయదారులును ఆహారపదార్థములను మిక్కిలి హెచ్చుగా నిలువచేయుచున్నారు. వీటిని

(3 వ పేజి చూడుడు)

ప్రపంచంలో ఎవరికిని కొరత యుండకూడదను ఆశయము

ఆర్థికదుస్థితి ఏర్పడకుండుటకు పునర్నిర్మాణపుటేర్పాటులు

వాషింగుటను, జనవరి 11:—

వదివేలకోట్ల డాలర్ల వ్యయమును సూచించుచు బడ్జెటును నేడు ప్రవేశపెట్టుచు రూజువెల్టు అధ్యక్షుడు కాంగ్రెసుకు ఒకసందేశ మంపెను.

ఇది పూర్ణయుద్ధమనియు, జాతియొక్క సంపదయంతయు యుద్ధమునకై వినియోగింపవలసియుండుననియు, యుద్ధకార్యములతో పాటు పునర్నిర్మాణ కార్యములు కూడ సాగింప ఉద్దేశించినట్లు రూజ్వెల్టుగారు తెలిపిరి. రూజువెల్టు సందేశములోని ముఖ్యభాగము లీదిగువ ప్రకటింపబడినవి.

పూర్ణయుద్ధము

మనస్థితికి భంగముకలుగనున్నది గనుక సర్వశక్తుల మనము యుద్ధము చేయుచున్నాము. ఇట్టి మహాప్రయత్నము గావింపనిచో జీవితసర్వస్వమనందును స్వాతంత్ర్యమును గాని, ఆత్మగౌరవమును గాని మనము నిలువబెట్టుకొనజాలము. ఈ యుద్ధములో సర్వశక్తులను మనము వినియోగింపకతప్పదు. విజయము కలుగవలెనను ఏకైకోద్దేశ్యముతో మనము మన ధనప్రాణములను అర్పణచేయవలసి యున్నది. మనజాతి మనసంఘము నాశముకాకుండ నుండవలసినచో ప్రజలధనప్రాణములు సమష్టి ప్రయోజనమునకు బానుగా నుపయోగపడులాగున వినియోగించుకొనబడునని ప్రతివాడు గ్రహింపవలసి యున్నది. ఇట్టియుద్ధములో ప్రజలందరు సైనికులే.

నానాటికి పెరుగుచున్న యుద్ధఖర్చులు

విజయమునకు కావలసిన యుద్ధపరికరములను మనసైనికులకును మిత్రమండలి సైనికులకును అందజేయ మనము కృతనిశ్చయులమై యున్నామనుటకు నానాటికి విశేషముగా పెరిగిపోవుచున్న యుద్ధఖర్చులే ప్రబలనిదర్శనము. పెరల్‌హార్బరుపై దాడి జరిగిన సమయమున 200 కోట్ల డాలర్లుగా నుండిన యుద్ధఖర్చు లిప్పుడు 600 కోట్ల డాలర్లకు మించినవి. 1944 ఆర్థిక సంవత్సరములో ఈ ఖర్చులు నెలకు 800 కోట్ల డాలర్లకు మించును.

1943 సం॥ జనవరి నుండి డిసెంబరు వరకు సేవలలోను, యుద్ధ పరిశ్రమలలోను పనిచేయుటకు యిప్పటికంటె యెక్కువగా 60 లక్షల మంది కావలసియుందురు. అంత ముఖ్యము కాని పనులు చేయుచున్నవారిని ముఖ్యపనులలోనికి మార్చుటవల్లను, ఇటీవల పనులు లేనివారికి పనులు కల్పించుటవల్లను ఈ సంఖ్య మనకు లభింపగలదు.

ఆహార సమస్య

మనము సర్వశక్తుల పోరాడి విజయము గాంచవలసినచో తగినంత ఆహార మవసరము, కనుక ఈ యుద్ధములో మనకు కావలసిన ఆహారపదార్థములను సేకరించి వినియోగించు బాధ్యతను నేను వ్యవసాయశాఖామంత్రిచేతులలో నుంచియున్నాను.

నిరాడంబర జీవనము నలవరుచుకొనవలెను

పౌరులకు అత్యవసరముగా కావలసిన వస్తువుల ఉత్పత్తి హెచ్చించి అవసరము కాని వస్తువుల ఉత్పత్తి తగ్గించుట ప్రభుత్వ బాధ్యతయై యున్నది. ఉత్పత్తి, సరఫరా చేయుటలో మనము అనవసరపు ఖర్చులను తగ్గింపవలెను. ఒకప్రమాణము నేర్పరుపవలె

(4 వ పేజి చూడుడు)

యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యల చర్చ

వాషింగ్టన్, జనవరి 11:—

యుద్ధానంతర పునర్నిర్మాణసమస్యల గూర్చి బ్రిటను, రష్యా, చైనా దేశాల రాయబారులు అమెరికను కార్యదర్శి కార్డెల్‌హల్ గారితో యీవాళ చర్చించిరి.

పౌరరక్షణ సమస్యలు

ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 11:—

ఇండియాప్రభుత్వ కార్యవర్గమున పౌరరక్షణ శాఖాసభ్యుడు సర్. జ్వాలాప్రసాదు శ్రీవత్సవాగారు పౌరరక్షణ సమస్యల విషయమై ప్రజాప్రతినిధులతో ఆలోచించుట కొక సమావేశమును ఢిల్లీలో యీనెల 25, 26 తేదీలందు జరుపదలచియున్నారు. ఈ సభకు రాష్ట్రాల మంత్రులు, గవర్నర్ల సలహాదారులు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు సర్ తేజ్‌బహదూరు సప్రూ, డా॥ మూంజే, శ్రీ సి. ఆర్. రాజగోపాలాచారిగార్లు వంటి ప్రముఖులు ఆహ్వానింపబడియున్నారు.

ఈదేశమున స్త్రీలు పౌరరక్షణ ఏర్పాట్లలో పాల్గొనుటే విషయములను ఆలోచించుటకు జనవరి 27 వ తేదీని వేరొక సభ జరుగును.

మద్యపాన నిషేధం

కాంగ్రెసు మంత్రివర్గం నిర్ణయము

సంయుక్తరాష్ట్రప్రభుత్వ నిర్ణయము

లక్నో, జనవరి 11:—

సంయుక్తరాష్ట్రమున మద్యనిషేధము ప్రస్తుతము అమలులోనుండు 6 జిలాలలో ఆర్థిక కారణాలవల్లను స్వల్పఫలము చేకూరుటచేతను నిషేధము తాత్కాలికముగా 1943 ఏప్రిలునుండి మానివేయుటకు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

అహమదాబాదులో బాంబు

పూనాలో 144 వ సెక్షను

(అసోసియేటెడ్ ప్రెస్)

సూరతు, జనవరి 11 —

సూరతుజిల్లాలో జలలపూరులో పోలీసువారు నేడు ముగ్గురు డాక్టరులను మరి ఆరుమందిని దేశరక్షణచట్టముకింద అరెస్టు చేసిరి. వీరిలో ముగ్గురు విధ్వంసక కార్యములను చేసిరని తెలుపబడెను

అహమదాబాదు, జనవరి 11:—

నేడు అహమదాబాదులో దర్యాపూరులో వకబాంబు ప్రేలినది. నష్టమేమియును కలుగలేదు.

అహమదాబాదులో లేబరు పెల్హేరు సెంటరులో నిన్నరాత్రి వకబాంబు ప్రేలినది. నేడిక్కడ వకబాంబును ప్రేలుడువస్తువులుగల కొన్నిటిన్నులను కనబడినవి. ఈ బాంబు ప్రేలలేదు.

దే. ర. చట్టముకింద అరెస్టులు

నేడు అహమదాబాదులో దే. ర. చట్టముకింద పోలీసువారు యిద్దరిని అరెస్టు చేసిరి.

పూనానగరములో 144 సెక్షను

పూనానగరములోను పేటలలోను యీనెల 13 వ తేదీవరకును ప్రజలెవరునుకర్రలు బాతీలు, కత్తులు మొదలైన ఆయుధములు ధరించి వీధులలో తిరగగూడదని జిల్లామేజిస్ట్రేటు యిదివరకే వుత్తరువుచేసెను. దీని గడువు ఫిబ్రవరి 12 వ తేదీవరకు యిపుడు హెచ్చించబడెను.

మార్షల్సువారి

చేతితో త్రిప్ప వీలగు మేలైన బియ్యపుమర

విటమిన్లు ధారాళముగానుండు దంపుడుబియ్యమువలె తయారుచేయును



గంటకు 20 శేర్ల బియ్యం తయారగును.

ఖరీదు రూ. 90/- లు నికరము

సుళువైన యీ చేతిమర కుటుంబ లేక గ్రామోపయోగాలకు ప్రత్యేకముగా తయారు చేయబడినది.

యంత్రసహాయముతో పనిచేయు మరలలో పట్టిన బియ్యమువలెగాక యిందులో పట్టినవి మంచి పుష్టికరంగా, శుభ్రంగా మెరుగులేకుండ నుండును.

దీనికి బాల్‌బేరింగులు అమర్చుటవలన, కొద్ది శ్రమతోటే పనిచేయును. బియ్యము నూకలు రాకుండా నుండటానికి హాల్లర్లు ఏకరీతిగా పనిచేయుట అవసరం. అందుకుగాను షాఫ్టుయొక్క హాపర్ చివర, బరువైన స్లయిడీలు ఒకటి అధికంగా అమర్చబడినది. విడిసామానులు కావలసినప్పుడల్లా దొరకును.

ఖరీదులకు, పూర్తివివరములకు యీదిగువ అడ్రసుకు వ్రాయుడు:—

మార్షల్ సన్సు అండ్ కంపెనీ (ఇండియా), లిమిటెడ్.,

మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీయర్సు,

మార్షల్స్ బిల్డింగ్, మద్రాసు.

చైనాలో ప్రత్యేక హక్కుల విసర్జన

అమెరికా బ్రిటను చైనాలకు ఒడంబడిక

యుద్ధానంతరం సమగ్రమగు ఒడంబడిక

ఒడంబడికలో ఇండియాప్రతినిధి సంతకము

లండను, జనవరి 11:—

చైనాలో తమకున్న ప్రత్యేకపు హక్కులను వదలుకొనుచు బ్రిటను అమెరికా ప్రభుత్వములు చుంకింగు ప్రభుత్వముతో ఒడంబడికలు గావించుకొనినవి.

బ్రిటను, చైనాలో తనకుగల ప్రత్యేకపు హక్కులను వదలుకొనుచు చుంకింగులోని చైనాప్రభుత్వముతో చేసికొన్న ఒడంబడికయందు ఈ క్రిందివరతులు కలవు:—

చైనికుల నుంచుహక్కు

"1901 లో చేసికొన్న పెకింగు బాక్సరు ఒడంబడిక ప్రకారం కొన్నిప్రదేశములలో సేనలనుంచుటకు బ్రిటిషువారి కధికారమున్నది. పెకింగులో బ్రిటిషు అధికారస్థాన ముండుటకు వీలున్నది. ఆహక్కులను బ్రిటను ఈ క్రొత్త ఒడంబడికమూలంగా రద్దుపరచుకొనుచున్నది.

అంతర్జాతీయప్రదేశములు

షాంగే అమాయీలలో అంతర్జాతీయప్రదేశము లనబడు స్థలములందు తనకుగల ప్రత్యేకపు హక్కులను బ్రిటను వదలుకొని ఆస్థలములలోని బ్రిటిషువారిని పరిపాలించు భారము యావత్తు చైనాప్రభుత్వమునకు ఒప్పజెప్పుచున్నది. చైనాప్రభుత్వము ఇచ్చట బ్రిటిషువారి యోగక్షేమములను గమనించుటకు పూచీపడినది.

టింట్సిను కాంటనులలో గల ప్రత్యేకపు హక్కులనుగూడ బ్రిటను విసర్జించెను. ఇచ్చట బ్రిటిషువారి యోగక్షేమములను బ్రిటిషు అధికారులుకాక చైనా ప్రభుత్వాధికారులే ఇకనుండి గమనించవలసి యుందురు.

బ్రిటిషు పౌరుల నేరముల విచారణ

చైనాలోని బ్రిటిషు పౌరులను, బ్రిటిషు కాన్సులర్ కోర్టులు కాక యిక చైనావారి కోర్టులే విచారించును.

చైనా బ్రిటనులు పరస్పరము, వర్తకము సాగించు నావలకు ప్రత్యేక సౌకర్యములు చూపుకొనును.

యుద్ధానంతరము సమగ్రమగు ఒడంబడిక

యుద్ధము ముగిసిన 6 నెలలలోగా చైనా బ్రిటనులు వర్తక విషయమునను, వర్తకనావల విషయమునను చైనా బ్రిటనుల స్నేహమును దృఢపరచు నిమిత్తమును సమగ్రమగు ఒడంబడికను తయారుచేసి

(4 పేజి చూడుడు)

మనోజ్ఞమైన ముఖలావణ్యమును మీ రేల పొందగూడదు!

మీరు యీసూత్రమును, అనగా ప్రతిరాత్రి రెండు బైల్ బీన్సు పుచ్చుకొనవలె ననునది ఆచరించినచో—శరీరారోగ్యమువలన శరీరమునకు అందముకల్గి మీ చర్మము మనోజ్ఞముగా నుండును.

బైల్ బీన్సు రక్తములోని కల్మషములను తీసివేసి, రక్తమును వృద్ధిపరచి రక్తనాళములను పోషించి ఇతరలోపములు మొదలగువాటిని పోగొట్టును. మీరు అందమయిన శరీరము కావలెనని యున్న నేటి రాత్రి నుండియే బైల్ బీన్సు సేవించుడు.

ప్రతిదినము 1,000,000కు పైగా బైల్ బీన్సు అమ్మబడుచున్నవి. మందులవర్తకు లందరు బైల్ బీన్సును అమ్ముదురు. ఖరీదు ఒక్కసీసా రూ. 1/- ఉచితమాదిరీలకు వ్రాయుడు. పోస్టేజికి ఒకఅణా చీటీ పంపవలయును.

దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:— బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అవి క్రమమును బలపర్చి, సుఖవిరేచనమునట్లు చేయును. ఇదేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, అందమును కల్గజేయును.

BILE BEANS

బైల్ బీన్సు మిమ్ములను ఎక్కువ అందపరచును.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య శు॥ అష్టమి
1943 సం॥ జనవరి 13 బుధవారం
బు॥ ఆ తె 5-56 రే రా 7-23 వర్జ్యం
ఉ 7-24 మొ 9-0 కు.
శు॥ నవమి జనవరి 14 గురువారం
సు॥ న తె 5-58 అశ్వ రా 7-47 వర్జ్యం
ప 3-43 మొ 5-21 కు మకరసంక్రాంతి.

ఆంధ్రపత్రిక
1943-వ సం॥ జనవరి 12 తేది
మంగళవారము

భూమి తనఖాబ్యాంకులు

భూమితణఖాబ్యాంకుల వార్షిక సమావేశమున శ్రీ టి. ఎ. రామలింగం చెట్టిగారు ప్రసంగించుచు, ప్రభుత్వమువారు కేంద్ర తణఖాబ్యాంకుయొక్క ఋణపత్రములనింకను హామీ చేయుటయు, ఇదివరకే బ్యాంకుల కొసగిన ఇతర సౌకర్యములను ఇంకను మరికొంతకాలము సాగించుటయు యెంత అవసరమో వివరించిరి. ఇతర సహకారసంస్థలవలె గాక, భూమితనఖా సహకారసంఘములు కేవలము ఒక్క వ్యవసాయకులకు పరపతి సౌకర్యముల నొసగి వారిని ఋణగ్రస్తతనుండి విముక్తుల గావించుటకు మాత్రమే ప్రత్యేకముగ నుద్దేశింపబడెను. ఈ పరపతిసౌకర్యములు, రైతులకు నిజముగ నుపయోగపడి, ఋణభారముల నుండి వారు బయటపడవలె ననిన యెడల, నీ బ్యాంకులు చాల చవుక వడ్డీ రేటుకు ఋణము లొసగగల్గియుండవలెను. బ్యాంకువారు స్వల్పవడ్డీకి ఋణము లొసగవలె ననినయెడల, వారికి గూడ స్వల్పవడ్డీలకు సొమ్ము లభించవలెను. ప్రభుత్వము వారి హామీ యున్ననేతప్ప నిది సాధ్యముగాదను విషయమును గుర్తించియే ప్రభుత్వమువారు కేంద్రభూమితనఖా బ్యాంకువారి ఋణపత్రములకు ప్రభుత్వపు హామీ నొసగుటకు ఇదివరకు నిశ్చయించుకొనిరి. నాటికిని నేటికిని ఈ రాష్ట్రమునందలి వ్యవసాయకుల ఆర్థికస్థితి యందెక్కువ మార్పెద్దియును గలుగలేదు. కేంద్ర భూమి తనఖాబ్యాంకు ఇంతవర కొసగిన పరపతి సౌకర్యములు కొన్నికోట్లవరకు వ్యాపించియున్నను—రైతుల ఋణ భారముతోడను, వారి ఆవశ్యకతలతోడను పోల్చినయెడలను—అదియత్యల్పము. కనుక, ప్రభుత్వము వారు తమ హామీని తొలగించుకొను విషయము నాలోచింపదగిన పరిస్థితులింకను దేశమునం దేర్పడ లేదు.

అదిగాక, ప్రభుత్వము వారు భూమితణఖాబ్యాంకులకు సంబంధించిన పనులకు ప్రత్యేకముగ కొంత సిబ్బందిని వినియోగించుచుండిరి. ఇందుకుగాను ప్రభుత్వము వారు మొదట నెట్టిప్రతిఫలమును కోరియుండలేదు. కాని ఇటీవల నీ సిబ్బంది కగువ్యయములో కొంత భాగమును బ్యాంకులు విభాగముగ చెల్లింపవలెనని కోరుచుండిరి. కేంద్ర బ్యాంకుయొక్క మొత్తపు వ్యయములో దాదాపు సగభాగ మీవిభాగములక్రిందనే చెల్లింపబడెను. దీనిని బట్టి, ప్రభుత్వమువారు గోరుచున్న విభాగములు, బ్యాంకుల కెంతభారముగనున్నవో వేరుగ చెప్పనక్కర లేదు. ప్రభుత్వమువారు, ఇతర సహకార సంస్థలకొరకుగూడ చాల సిబ్బందిని నియమించియుండిరి. కాని దాని కగు వ్యయమును సదరు సంస్థలనుండి రాబట్టుటకు ప్రయత్నించుట లేదు. అట్టిచో, భూమి తణఖాబ్యాంకుల సందర్భమునమాత్రము ఈ కొత్తపద్ధతి నవలంబించుటకు కారణము కనుపింపదు. అంతియగాక బ్యాంకు ఋణపత్రములను తాము హామీచేసి యుండుటచే, బ్యాంకువారొసగు ఋణముల గురించి తాముగూడ జాగ్రత్తగ కనిపెట్టుచుండు టవసరమను కారణముచే ప్రభుత్వమువారీ సిబ్బందిని నియమించుకొనిరి. ఆసిబ్బందిపై బ్యాంకువారి కెట్టి అధికారమును లేదు. అట్టిచో దీనికగు వ్యయమును బ్యాంకుగూడ భరింపవలెననిగోరుట యంటెట్టి న్యాయమును కనుపింపదు. ప్రభుత్వమువారీ విభాగములను గోరనియెడల కేంద్ర బ్యాంకు యొక్క ఆర్థికస్థితి నేటికంటె నింకను చాల బలపడియుండెడిది. ప్రభుత్వ హామీ లేకుండగనే చవుక వడ్డీలకు పెట్టుబడుల నాకర్షింపగల స్థితి గూడ కేంద్ర తనఖాబ్యాంకున కేర్పడియుండెడిది. అటుల గాక, కడు భారములగు ప్రభుత్వ సిబ్బంది ఖర్చులగూడ ఇప్పుడే తనఖాబ్యాంకుల నుండి రాబట్ట చూచుటవలన నట్టి స్థితిని మరింత దూర మొనర్చినవారగుచున్నారు.

జి. టి. బోగుగారీవిషయమున సమాధాన మొసగుచు, బ్యాంకులు వ్యాపారసంస్థ లగుటచే ప్రభుత్వము నుండి ప్రత్యేక సహాయము నభిలషింపరాదని నుడివియుండుట శోచనీయము. దీనినిబట్టి, బోగుగారు, ఈ రాష్ట్రమున భూమి తణఖాబ్యాంకుల కిట్టి సహాయ మొసగుటకు ప్రధానకారణములనే మరచి రని భావింపవలసి యున్నది. ప్రభుత్వపు ఆర్థికస్థితికి ఈ రాష్ట్రమున వ్యవసాయమే పునాది. అందుచే, వ్యవసాయకులకు సరియగు పరపతిసౌకర్యముల కల్పించి, వారి ఆర్థికస్థితిని బలపరచుట ప్రభుత్వము వారికి అవసరము. ప్రభుత్వము నిర్వహింపవలసిన ఈ కార్యభారమును, కేంద్ర తణఖాబ్యాంకును ఇతర సహకార సంస్థలును నిర్వహించుచున్నవి. కనుకనే సహకారసంస్థలను కేవలము వ్యాపారసంస్థలుగ పరిగణింపక ప్రభుత్వము వారు, దీనికి ప్రత్యేకముగ నొక యుద్యోగశాఖ నేర్పరచి, సహకారసంస్థలకు కొన్ని ప్రత్యేక సౌకర్యములనొసంగుచున్నారు. ఇట్టి స్థితిలో శ్రీ బోగుగారు సహకార సంస్థలపట్ల కేవలము వ్యాపారసూత్రములనే వర్తింపజేయవచ్చునని తలంచుట పొరబాటు. భూమి తణఖా బ్యాంకుల సదుపాయముల నాలోచించునపుడు ప్రభుత్వమువా రీభేదమును మరువరని తలంచెదము.

క్రొత్త అడ్వొకేట్లు

చెన్నపురి, జనవరి 11:—

శ్రీ జి. కామేశ్వరరావు, శ్రీ జి. రామకృష్ణప్పగారలు నేడు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ ప్రధానన్యాయమూర్తి, న్యా॥ లక్ష్మణరావు, న్యా॥ కృష్ణస్వామి అయ్యంగార్ల ఎదుట చేర్పుకొనబడిరి.

గోదుమబస్తాలు నిలువచేసిన వర్తకుని అరెస్టు

మదరాసు, జనవరి 11:—

అన్నాపిళ్లవీధిలో గోరుముల అంగడిని పోలీసులు నిన్నసాయంత్రం ప్రవేశించి అక్కడ వర్తకుడు నిలవచేసియుంచియుండిన 115 గోదుమ బస్తాలను వశపరచుకొనిరి. యీ సందర్భమున అబ్దుల్ రహిమాన్ అనే వర్తకుని దేశరక్షణనిబంధనల క్రింద అరెస్టుచేసిరి. ఈ వర్తకుడు తరువాత బెయిలుమీద వదలివేయబడెను.

ట్యూనీషియా:

జర్మనుల ఆత్మరక్షణయుద్ధం

70 వేలసేనను ట్యునీషియాలో దింపిరి

జనరలు జిరో ప్రకటన

నైసర్గిక పరిస్థితులు వారి కనుకూలంగా నున్నవి

లండన్, జనవరి 11:—

పడమటి ఆఫ్రికాలో సంచారం చేస్తూ జనరలు జీరోగారు యిట్లు తెలిపినట్లు మెరాకో రేడియో ప్రకటించెను:—

ప్రమాదస్థితిలో నున్న రోమెలుసేనను రక్షించుటకును, రషియాలో కలిగిన ఓటమిని కప్పిపుచ్చుటకును జర్మనీసేన 70,000 నావలలోను విమానాలలోను టునీషియాలో దిగెను. ఇపుడు బ్రిటిషు అమెరికను స్రోచిసేనలను మంచి ఆయుధబలంగల శత్రుసేన ఎదరించుచున్నది. యుద్ధచర్యలు చాల నెమ్మదిగ జరుగుచున్నవి. దేశము ఎగుడుదిగుడు కొండలతో నిండియుండుటయు, వశపరచుకొన్న స్థానాల ప్రాముఖ్యతబట్టియు ఆలస్యమగుచున్నది. తొందరగ పనిజరిగేదే కాని నష్టం ఎక్కువగును."

డంకిర్కువలె జరుగకూడదని జర్మనుల కృషి

ఉత్తరాఫ్రికాలో నున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాసెను. డంకిర్కులో బ్రిటిషుసేన ఉన్నస్థితిలో యిపుడు జర్మనులు పడియున్నారని ఒక సైనికాధికారి తెలిపెను. అపుడు బ్రిటిషువారు పారిపోయినంతవడిగా పారిపోరాదనియు, ట్యునీషియాలో తా మొకడంకిర్కు నాటక మాడరాదనియు జర్మనులు ఆదుర్దాపడుచున్నారు. "ఆత్మరక్షణ" యే జర్మను సైనికుల ప్రస్తుత సంకల్పమై యున్నది. కదలిపోరాదనియు పూర్తిగ సేనను తా రక్షించుకోవాలని వారు దృఢసంకల్పంతో నున్నారు. వారిని టునీషియా నుండి తరిమివేయుటకు ప్రయత్నించువారు చాల నష్టపోవలసియుండును. గతవారం మిత్రసేనలు గస్సీ తిరిగి కనుగొన్నదాని బట్టి జర్మను లెంతగట్టిగ నాటుకపోయిరో ఎంత ప్రబలమగు రక్షణయేర్పాటులు చేసుకుంటున్నారో తెలిసెను.

కష్టతరమగు యుద్ధం

రెండు పక్షములవారు సలిపిన గస్సీచర్యలవలన వీరిశక్తి వారు, వారిశక్తి వీరు తెలుసుకొనిరి. ఎంతో త్యాగంచేసి, యెక్కువ తయారుపడి గొప్ప తెలివితేటలు గల వ్యూహం పన్నిచేసినగాని గెలువ లేరనియు, అదియు దీర్ఘకష్టతరమగు యుద్ధం జరిగిన పిదపసేననియు తెలిసెను.

నైసర్గిక స్థితిగతులు

ఉత్తర ట్యునిషియాయందు యీకాలంలో సేలం తా బురదగనుండును గాన ఆయుధ మోటారులు సులభంగా నడవవు. పెద్దయుద్ధచర్యలు జరుపుటకు వీలుండదు. జనవరి ఫిబ్రవరులందు వానలుకూడ జాస్తిగా నుండి పురోగమనదాడులు జరుపుట ఉభయులకు కష్టంకావున జర్మనులు రక్షణ చర్యలే దిట్టపరచుకొంటున్నారు. కొండచాటులందును పల్లములలోను కనబడకుండా మరఫిరంగులను అమర్చుచున్నారు. సిమెంటు కట్టడములను కట్టితే కనబడతాయని కట్టలేదు. నైసర్గిక పరిస్థితులు వారి కనుకూలంగా నున్నవి. వారి మరఫిరంగికేంద్రాలు చిన్నవగుటచే పైకగపడవు. యుద్ధరంగాని కతిచేరువలో మిత్రసేనలవలెనే శత్రుసేనలుగూడ విమాన కేంద్రాలు స్థాపించుకొనుచున్నారు. వారికి సప్లయి కేంద్రాలు దగ్గరలోనున్నవగుటపాయం ఉన్నప్పటికి, యీ వర్షకాలంలో విమానాలు దిగి ఎగిరే గట్టి మైదానాలు చాలవు. గతవారమంతా విమానదళాలు శత్రుకేంద్రాలు రైల్వే స్థానాలపై బాంబులు వేసినవి.

మేటూరు వదమర కొండలను బ్రిటిషువారు వదలిరి

టునీషియాలో ప్రధానసైన్యంతో నున్న రాయిటరు విలేఖరి పంపిన యీ దిగువ తంతి ఆలస్యంగా వచ్చింది:

మేటూరుపురమునకు పడమర నున్న రెండుకొండలను జర్మనుల వశమునుండి తప్పించుటకు చిన్న బ్రిటిషు సేనకును పెద్ద జర్మను సైనికదళమునకు యుద్ధం జరిగి చివరకు, బ్రిటిషువారు వదలిరావలసివచ్చెను. గ్రీనుకొండ, సుగరులోఫు కొండలను జర్మనులు కొన్నివారాలనుండి ఆక్రమించి, నిలువరించుకొని యుండుటేగాక, శత్రుసేనలు రాకుండా మందుగనులు, మరఫిరంగులు నాటియుంచిరి. దక్షిణఇంగ్లాండు సైన్యం వారిపై దాడివెడలుపరికి గ్రీనుకొండపై నున్న జర్మనుసైన్యం తీవ్రంగా గుండ్లవర్షము కురిపించెను. ఉదయం దాడిలో బ్రిటిషు సేన కొంచెం విజయం పొందెను. కాని జర్మనులు అధికసంఖ్యగ వచ్చుపరికి, లాభం లేక వెనుకకు మరలిరి.

అరఖాన్ జిల్లాలో పోరాటం

మయూ పెనిన్సులాలో స్వల్ప సంఘర్షణ

అల్పమగు జపాను ప్రతిఘటన

న్యూఢిల్లీ, జనవరి 11:—

ఉత్తర అరఖానులో మయూ పెనిన్సులాయందు మనసేనలకు యింకా అక్కడక్కడ ప్రతిఘటన నొసగుచున్న కొన్ని జపానీయపార్టీలు ఆ ప్రదేశంలో దక్షిణ భాగమున ఫెల్ పాయింటు అనే స్థలముతో అంతమయ్యే ఏరియాలో నున్నారని ఒక భారతీయ సైనికోద్యోగి తెలిపెను. బ్రిటిషు సేనలకు శత్రుసేనలకు మరికొన్ని సంఘర్షణలు జరిగెను. జపానీయులు ఎక్కువసేనలు నష్టంపొందిరి. శత్రు మరఫిరంగులు ఇతర రకాల ఫిరంగులు ప్రేల్చినప్పటికి బ్రిటిషు సేనలదెబ్బ తప్పించుకోలేకపోయెను.

మయూ పెనిన్సులా కొండలు నదులపెనుక జపానీయులు దాగుకొని బ్రిటిషుసేనల ఒత్తిడిని ఎదుర్కొటకు ప్రయత్నిస్తున్నవి. ఉభయ సేనలకు స్వల్ప సంఘర్షణలు జరిగెను.

రతెడాంగ్ వద్ద జపానీయులు పట్టుదలతో బ్రిటిషుసేనల ప్రతిఘటింపయున్నట్లు తోస్తున్నది. మనసేనలు రతేసైపు శత్రుసేనలపు ఎక్కువ ఒత్తిడి కలుగజేస్తున్నవి. జపానీయులు బర్మీయుల మతభావాలను సరకుజేయక రతెడాంగులో బుద్ధఆలయాలలోనే తమ రక్షణలను నిర్మించియున్నారు.

మన మెట్టసేనలేగాక ఆర్. ఏ. యఫ్. విమానాలు కూడా శత్రువుల మీద గట్టి దెబ్బలు తీస్తున్నవి.

ఆక్యాబ్ దీవిలోని గ్రామాలపై బాంబులు

అరఖాన్ జిల్లాలో మయూనదికి ఉభయపార్శ్వములలో టొంబెయిక్ ప్రాంతమందును, మయూ పెనిన్సులాయందును రతెడాంగుకు చుట్టుపట్టను పోరాటం సాగుచున్నదని ఇండియా సమష్టి యుద్ధకార్యాలయప్రకటన దెలిపెను. రతెడాంగును రక్షిస్తున్న శత్రుసేనలకు మన సేనలు ఒత్తిడి కలిగిస్తున్నవి.

నిన్న రాయలు బాంబరు విమానాలు, పోరాటవిమానాల వెంట తీసుకొని వెళ్లి అక్యాబు దీవిలో శత్రు ఆక్రమిత గ్రామాలను బాంబుచేసెను. బర్మాలో యితరచోట్ల మరికొన్ని విమానాలు దాడిచేయు వెళ్లి రైల్వే బండ్లను తగులబెట్టెను. జపానీయ సప్లయి పడవలపై ఫిరంగులు ప్రయోగింపబడెను.

నిన్నరాత్రి బరువుబాంబర్లు ఆక్యాబు దీవికి వెళ్లి గ్రామాలపై అనేకటన్నుల బాంబులు కురిసించెను. ఈ పనులకు వెళ్లిన మన విమానాలన్ని భద్రముగా తిరిగివచ్చెను.

అమెరికను వైమానిక చర్యలు

అమెరికను విమానాలు నిన్న మాండలే వద్ద మిట్గ్గి వంతెనమీద తీవ్రంగా దెబ్బ తీసెను. ఆ వంతెన నడుమభాగానికి బాంబు సూటిగా తగిలెను. జపానీయులు సప్లయిను సాగించుటకు రాకపోకలు సాగించుటకు యీ వంతెన చాలా ముఖ్యము.

జనవరి 8 వ తేదీని అమెరికను విమానాలు బర్మాతళాన్యభాగమున మరికొన్ని శత్రులక్ష్యాలపై దెబ్బతీసి విశేషనష్టం కలిగించెను. అన్ని అమెరికను విమానాలు భద్రముగా తిరిగివచ్చెను.

జపాను డిస్ట్రాయరు నాశనం

లీ కాన్వాయి నాల్గురోజు యుద్ధం

లండను, జనవరి 12:—

మిత్రమండలి టార్పెడోవిమానాలు గస్మటా దీవివద్ద ఒక జపాను డిస్ట్రాయరు యుద్ధనౌకను ముంచినవి.

లీ రేవునందు మునుగగా మిగిలిన శత్రు నౌకలను మిత్రవిమానాలు వెంటాడి, న్యూబ్రిటను దక్షిణతీరాన శనివారంరాత్రి మరల బాంబులువేసి తరిమినవి. రెండు నౌకలపై సూటిగ బాంబులుపడినవి. కాని చీకటిలో అవి యుద్ధనౌకలో వర్తకనౌకలో తెలియదు. ఈ కాన్వాయిపై విమానదాడి నాల్గురోజుల నుండి జరుగుచున్నది.

ఇకమీద తెల్లకాగితాలు దొరకవు

అన్నిపనులకు బ్రౌనుకాకితాలే ఉపయోగించుకోవలె

కాగితం ఉత్పత్తి కమిషనరుతో మా ప్రతినిధి సంభాషణ

ఆంధ్రవేపరుమిల్లు భవిష్యత్తుగూర్చి విశ్వాసం

(మా ప్రత్యేకవిలేఖరి)

రాజమండ్రి, జనవరి 11:—

ఇండియా ప్రభుత్వపు కాగితముల ఉత్పత్తి కమిషనరుగారైన యమ్. పి. భార్గవగారు ఆంధ్రవేపరు మిల్లును సందర్శించుటకు ఢిల్లీనుండి ఈ నెల 6 వ తేదిన రాజమండ్రికి వచ్చిరి.

భార్గవగారిని మా ప్రత్యేక విలేఖరి సంప్రదించి హిందూదేశ కాగితముల పరిశ్రమ విషయమై ప్రస్తుతము ప్రజలనుభవించుచున్న కాగితము కరవునుగూర్చి ప్రశ్నించగా వారు ఈ విధముగా చెప్పిరి:—

దేశంలో ఉత్పత్తి

మన దేశములో ప్రస్తుతము పనిచేయుచున్న కాగితముల మిల్లులు 12. ఇప్పుడు అవి రాత్రింబగళ్లు పనిచేయుచున్నవి. ఇండియాలో యుద్ధము నకుపూర్వము రెండువందల వేలటన్నుల కాగితము కర్చగుచుండెను. మన దేశములో తయారగు కాగితము 96 వేల టన్నులు మాత్రమే.

కాకితం పొదుపుగ వాడవలెను

మిగతా కాగితము పశ్చిమ ఖండ దేశములనుండి దిగుమతి చేసుకుంటూ వుండేవారము. యుద్ధమువల్ల ఆ దిగుమతు లాగిపోయినందువల్ల మన దేశము చాలా కష్టపరిస్థితుల్లో వుంది. ఈ క్లిష్ట పరిస్థితుల నెదుర్కొనుటకు రెండే మార్గాలు. కాగితపు ఉత్పత్తి అన్నివిధాలా వృద్ధిచేయుటయు, ఒకటి చాల పొదుపుగా వాడవలెనుకాని, ప్రభుత్వంవారు కాగితము పొదుపుగా వాడవలసిందని అన్నిశాఖలకు నిక్కచ్చిగా హెచ్చరించియున్నారు. దీనివలన నూటికి 30వంతులు ప్రభుత్వమువారు వాడకము తగ్గించదలుచుకున్నారు. ప్రభుత్వముకంటె ప్రజలు కాగితాన్ని ఎక్కువ పొదుపుగా వాడడము నేర్చుకోవాలి. అతి ముఖ్యావసరాలకే కాగితం వాడాలని ప్రజలను నేను ప్రార్థిస్తున్నాను. క్రొత్తగా క్లాసు పుస్తకాలను అచ్చువేయడము పూర్తిగా మానివేయాలి. యుద్ధం సాంతంఅయేవరకు పాతపుస్తకాల సంపాదించి చదువుకోవాలి.

ప్రశ్న: మన దేశంలో తయారయ్యే కాగితం నూటికి 90 పాళ్లు ప్రభుత్వమువారే తీసుకుంటే ఇంక ప్రజలకు మిగిలేదేమిటి? ఇక్కడ తయారగు దానిలో ఇంకా యెక్కువభాగము ప్రజోపయోగార్థము వదలివెయ్యవలెను. అప్పుడు కాగితం కరువు కొంత తగ్గుతుంది.

తెల్లకాగితాలు దొరకవు

జ: దీనివిషయమై ప్రభుత్వమువారు గట్టిగా ఆలోచిస్తున్నారు. క్రమేణా ప్రభుత్వమువారిఅవసరాలుతగ్గించి ప్రజలకుక్కువ భాగము వదలివేయగలరు. అదిగాక మిల్లులన్నీ యెక్కువరకాల కాగితాలు తయారుచేయకుండా స్టాండర్డు క్లాతులాగా, స్టాండర్డు క్వాలిటీ కాగితాలు తయారుచేయించేందుకు దేర్పాట్లు చేస్తున్నారు. ఇట్లాచేయడమువల్ల ఇపుడు ఉత్పత్తి 96 వేలటన్నులనుండి 110 వేల టన్నులకు పెరగవచ్చునని అంచనా వేయబడింది. అచ్చుమైన తెల్లకాగితాలు ఇకనుండి తయారే లేకపోవచ్చును. తెల్లకాగితాల తయారుకు బ్లీచింగుపౌడరు కావాలి. దీని నెప్పుడూ మనము విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాము. దిగుమతు లాగిపోయినయి. ఈ మధ్యమన దేశంలో రెండు మిల్లులు బ్లీచింగుపౌడరు తయారుచేస్తున్నయి. ఆ తయారులో యెక్కువభాగము ఆరోగ్యశాఖవారికే కావాలి. కాన తెల్లకాగితంకోసం దేవులాడి లాభంలేదు. బ్రౌనుకాగితమే దొరుకుతుంది. అదే వాడాలిక ప్రజలు.

ఆంధ్రవేపరు మిల్లులు

ఆంధ్రవేపరుమిల్లునుగూర్చి అడుగగా వారీ విధంగా చెప్పారు.

ఈ వేపరుమిల్లుకు మంచిభవిష్యత్తుంది. యింకా కొన్ని విషయములకు కొన్ని మరమ్మతులుచేస్తే రోజుకు 10 టన్నుల కాగితం ఉత్పత్తిఅవుతుంది. ప్రస్తుతము 5 నుంచి 7 టన్నులు తయారవుతూవుంది. మిల్లుపనిచేయటానికి ప్రభుత్వమువారు అన్నిసౌకర్యాలు చేస్తారు. ప్రభుత్వమువారి ముఖ్యోద్దేశము ప్రతి మిల్లుచేత యెక్కువ తయారుచేయించటమే కాన ప్రభుత్వపు అలక్ష్య మేమీ వుండదు.

చేతికాగితాల పరిశ్రమ

ప్రశ్న: ప్రభుత్వమువారు చేతికాగితపు పరిశ్రమలనుకూడా వృద్ధిచేయుటకు ప్రయత్నించారా?

జ: నేనీపని పూర్తియైనతరువాత చేతికాగితపు పరిశ్రమ విషయమై ఆలోచిస్తాను. ఇప్పుడీ రాష్ట్రప్రభుత్వములు ఈ కాగితపు పరిశ్రమలకు తగినంత సహాయము చేయుచున్నది.

శ్రీ భార్గవగారు ఒరిస్సా రాష్ట్రమందున్న ఓరియంటు కాగితపుమిల్లును తనిఖీచేయుటకు ఇచ్చటనుండి పోయిరి.

ఆర్షతేజాయునశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము
(ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము
(బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము
(సర్వప్రమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము
(వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి
(పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

మీ వెండ్రుకలను కాపాడుటకు మార్గము
మీ వెండ్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా
కామినియా నూనె (రిజిష్టర్డు)
ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది.
1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.
వి. పి. ఖర్చులు వేరు.
రు. 0-0-9 స్టాంపులు పంపిన స్టాంపులు పంపబడును.
అన్నిచోట్ల దొరకును.
హోల్ సేలర్లు:
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2.

ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చులు, వైండింగ్ వైర్లు, ఇన్సులేటింగు సామాన్లు, కేబిల్సు, వెల్డింగు ఎలక్ట్రోడ్సు వాటిపరికరాలు వగైరా.
మెషినరీ, యినుపసామాను, వ్యయసాయ, పారిశ్రామిక పనిముట్లు, గ్రైండింగ్ వీల్సు, ఆకుర్లు, ప్లేటులు, లోహం కరిగించు మూసలు వగైరా.
కార్బొరండమ్ కమ్మరి, సీత్ రాళ్లు, తదితర కార్బొరండం స్పెషలిస్టులు, డెమిరగ్ వ్యవసాయపు పంపులు, యిళ్ళపనుల కుపయోగపడు నీటిసిస్టంలు.
డెల్కో చిన్న మోటార్లు, నీటిసిస్టంలు.
వివరములకు:
ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ,
ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు అండ్ కంట్రాక్టర్లు.
13, బ్రాడ్వే, మద్రాసు.
ఫోన్: 8040. పోస్టు బాక్సు నెం. 95. Telegrams: "EASUN."
బ్రాంచి: వెస్టు టవర్ వీధి, మధుర.

ఇసుకబస్తాలమధ్య ధాన్యం నిలవ

బొంబాయి, జనవరి 11:—

బొంబాయినగరములో చాలమంది వర్తకుల యిళ్లను గత వారాంతమున పోలీసువారు సోదాచేసిరి.

రహస్యముగా హెచ్చుధరలకు అమ్ముటకు యీవర్తకులు అనేకరకముల ధాన్యములబస్తాలను తమయిళ్లలో నిలువచేసిరి. ఇట్టి బస్తాలలో నాలుగువేలబస్తాలు యీ యిళ్ళలో పోలీసువారికి కనబడినవి. వారు వాటిని తీసుకొనిపోయిరి. 12 మంది వర్తకులను అరెస్టుచేసిరి.

నాగజేవివీధిలో వకచోట యిసుకబస్తాలు వక గోడవలె అమర్చబడెను. ఏ. ఆర్. పి. దళమువారు వాటి నమర్చిరని అందరు ననుకొనుచుండిరి. పోలీసువారికి సంచేహము కలిగినందున వారుపైనున్న యిసుకబస్తాలను దొర్లించిరి. వాటి అడుగున 300 ధాన్యపు బస్తాలు దాచబడియుండెను. వీటిలో గోధుమలబస్తాలును బియ్యము బస్తాలును కూడ నుండెను.

1000 గోదుమపిండిబస్తాలు దొరుకుట

ఫ్రీయరోడులో రొట్టెలను తయారుచేయునట్టి నాలుగు నుకొణములలో 1000 గోదుమపిండి బస్తాలు కనబడెను.

కాలాబాసులోను అంతవాడిలోను కూడ యిళ్లసోదాలు జరిగినవి.

మేలయిన రకము
దేశీయమయినది
ప్రపంచములో శ్రేష్ఠమైనదానితో తులతూగును
సరిక్రొత్త డిజైను: బలిష్ఠమయిన ఉక్కు: ఆసౌంతము హెచ్చుతగ్గులు లేకుండా తయారుచేయబడినది.
"హిండ్" మీకు కొద్దిక్షణములో అత్యధికమైనవేగముగా పోవును. ఎంత అందముగా నుండునో అంత దృఢముగా నుండును.

హిండ్ సైకిల్సు లిమిటెడ్.
250, వర్లి, బొంబాయి.
మేనేజింగు ఏజంట్లు:—బిర్లా బ్రదర్సు లిమిటెడ్.
లోకల్ ఏజంట్లు:—చిమన్‌లాల్ దేశాయి అండ్ కో,
సుంకురామచెట్టివీధి, మద్రాసు.

మొహరం పండుగలు

144 వ సెక్షనుక్రింద ఉత్తరువులు

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, జనవరి 11:—

కర్నూలు తాలూకాలోని గూడూరు గ్రామములో హిందు, మహమ్మదీయులకు మనఃస్పర్ధలు దొక్కువగా నున్నవని తెలిసి కర్నూలు స్టేషనరీ సబ్ మేజిస్ట్రీటుగారు పి. ఆర్. పి. సి. 144 సెక్షనుక్రింద ఒక ఉత్తరువు జారీచేయుచు మొహరంపండుగలలో హిందువులు మేళముతో వూరేగింపుగాని మరియితరఉత్సవములుగాని వీధులలో తీసుకొని పోకూడదనియు, ఇండ్లలో గాని దేవళములలోగాని మేళములు వాయించకూడదని తెలిపియున్నారు. దేవళగర్భగుడిలో మాత్రం మామూలుమేరకు హిందువులపూజ కొరకు మేళము వాయించుటకు అనుజ్ఞ యిచ్చియున్నారు.

ఆత్మకూరు

కర్నూలు మరియు ఆత్మకూరు పట్టణములో మొహరంపండుగలలో వేషములు వేయవలెనన్న, యిండియన్ పోలీస్ ఆక్టు 30 సెక్షను ప్రకారము లైసెన్సు పొందవలసి యున్నదని ఒక ఉత్తరువు జారీచేయబడినది.

నంద్యాల

నంద్యాల, జనవరి 10:— మొహరం పండుగదినములందు 48 గంటలముందుగా లైసెన్సుపొందనిది యెవరును వుత్సవములుగాని, వేషములుగాని యీపుర ఆవరణయందు బయటకు దీయరాదని స్థానికజిల్లా పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు అగు శ్రీ ఆర్. ఎం. మహాదేవన్‌గారు పోలీసు చట్టముక్రింద వుత్తరువుల ప్రకటించియున్నారు.

ఇచట జరుగుచుండిన 2 సినీమాలను మొహర్రం పండుగ సందర్భమున ఆపివేయజేసినవి.

నిడుబ్రోలు

నిడుబ్రోలు, జనవరి 11:—

ఈ సంవత్సరము మొహరం వుత్సవములు సంక్రాంతిపండుగ వుత్సవములు కలిసి వచ్చినందున అధికారులు, హిందువులు యెవరు వుత్సవములు, మీటింగులు తదితరములు జరుపరాదనియు; అవసరమైనచో అధికారుల వుత్తర్వు పొందవలయుననియు ప్రకటించిరి.

శ్రీ భావనారాయణస్వామివారి ప్రతిరోజు వుత్సవములు మామూలుగా జరుగుచున్నవి.

కాకినాడలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు సోదా

తెనాలిలో అరెస్టు

[మా విలేఖరులవద్దనుండి]

కాకినాడ, జనవరి 11:—

తూర్పుగోదావరి జిల్లాకమ్యూనిస్టు పార్టీ ఆఫీసు నిన్నసాయంకాలము పోలీసువారు సోదాచేసిరి. అఖిలభారతకమ్యూనిస్టుపార్టీ సెంట్రలు కమిటీ మెంబరు పి. సుందరయ్యగారు దచబనేయుండిరి. వారివద్ద కొన్ని కాగితాలను ఆఫీసులోని అయిదు కాంగ్రెసు జాతీయపతాకాల్ని పోలీసువారు స్వాధీనపఱచుకొనిరి. (స్వ. వి.)

శ్రీ ఎలమంచి వెంకటప్పయ్యగారి అరెస్టు

తెనాలి, జనవరి 11:—

తెనాలిలో శ్రీ ఎలమంచి వెంకటప్పయ్య (హిందీప్రచారక్) గారిని నిన్నటిరోజున తెనాలిపోలీసువారు అరెస్టుగావించి తెనాలి సబ్ జైలులోరిమాండునందుంచిరి. వీరిపైన గత తెనాలిపోలీసువారు ప్రభుత్వోద్యోగులను నిర్బంధించిరని ఒంగోలుఅడిషనల్ స్పెషల్ మేజిస్ట్రీటు ఆలి జనాబ్ అన్సారీగారి వద్ద ఇండియాదండనచట్టంక్రింద కేసును దాఖలు చేసిరి.

ఆరమ్ము అక్టుక్రింద కేసు

కర్నూలు, జనవరి 11:—

కర్నూలు జిల్లా రైతుసంఘ కార్యదర్శియగు శ్రీ. యస్. నరసింహారెడ్డి గతనెల పాణ్యం రైల్వేస్టేషనులో అరెస్టు చేయబడిరి. రెండురివాల్వర్లు, ఒకపిస్తోలు, 50 కార్ట్రిడ్జులు నుండినవని కర్నూలు అడిషనల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రీటు కోర్టులో ఇండియన్ ఆర్మ్సు ఆక్టు 19 క్రింద పోలీసువారు చార్జిషీటు దాఖలుచేసియున్నారు. యీ నెలలో విచారణ ప్రారంభమగును.

అరెస్టుచేయబడినవారి విడుదల

భీమవరం, జనవరి 10:—

భీమవరం డిస్ట్రిక్టు మునసబుకోర్టు రికార్డులు తగులబడిన సందర్భములో పోలీసువారిచే అరెస్టుగావింపబడి రిమాండుచేయబడిన శ్రీ సూరంపూడి భీమదాసుగారిని నిన్నటిదినం విడిచిపెట్టివేసిరి. (స్వ. వి.)

ఆహారపదార్థాల సమస్య

(1 వ పేజి తరువాయి)

స్వాధీనపరుచుకొని ప్రజలకు విక్రయించుటకు ఇండియా దొరతనమువారు తగిన యేర్పాటులను చేసియుండలేదు. ఈ పదార్థములనిష్కారణముగా నిలువపడియున్నవి." అని కొందరు ఇండియా దొరతనమునకు సూచించియున్నారు.

ఉత్పత్తిని అధికముచేయు ఉద్యమం

ఢిల్లీ, జనవరి 11:—

నేడు ఢిల్లీలో పత్రికల ప్రతినిధులసభలో రాజప్రతినిధి కార్యసంఘసభ్యులు సర్ జోగీంద్రసింగు గారిటుల నొక ప్రకటనచేసిరి.

"దేశములో ఆహార పదార్థములను ఇంకను చాల హెచ్చుగా పండించుటకు దొరతనమువారు చేసిన ప్రచారమువలనను ప్రయత్నమువలనను నిరుటికంటె అదనముగా 70 లక్షల యకరములభూమిలో వరిధాన్యమును జొన్నలును పండించబడెను. నిరుడు 730 లక్షల యకరముల భూమిలో వరిచేలు వేయబడెను. ఇపుడు 750 లక్షల యకరములలో వరిచేలు వేయబడెను. ఇదివరకు 510 లక్షల యకరములలో జొన్నచేలు వేయబడెను. ఈ సంవత్సరం 560 లక్షల యకరముల భూమిలో జొన్నలు వేయబడెను. బొంబాయి, మధ్యరాష్ట్రి, పంజాబు, బీహారు సంయుక్త యీ అయిదురాష్ట్రములలోను కలసి అదనముగా 40 లక్షల యకరముల భూమిలో వరిచేలును జొన్నచేలును వేయబడెను. తక్కిన రాష్ట్రములనుండి లెక్కలింకను రాలేదు. ఈ లెక్కలు కూడ వచ్చినయెడల మొత్తము 70 లక్షల యకరముల భూమిలో అదనముగా వరి జొన్నచేలు వేయబడెనని తేలగలదు. మేము ఆశించిన మొత్తము గూడ నిదియె. దానికి కొరత యుండదు.

జనవనార ప్రత్తిపంటలు

అధికమైన ఆదాయమును సమకూర్చునట్టి జనుము, ప్రత్తి మొదలైన వాటిని పండించుచుండిన భూములలో వాటికి బదులుగా వరిని, జొన్నలను పండించిరి. నీటివసతిగల భూములన్నిటిలోను యిదివరకే సాగుబడి జరుగుచున్నది గనుక, అదనము పంటలకు యింకను హెచ్చుగా సాగుబడికి తగిన భూమి లభించజాలదు.

వ్యవసాయదారులకు ముజరా

ప్రత్తిని పండించుచున్న చేలలో వరిని జొన్నలను పండించినందుకు వ్యవసాయదారులకు నష్టపరిహారముల ముజరానిచ్చుటలో యిండియా దొరతనమువారు 86 లక్షల రూపాయలను వ్యయపరచిరి.

దిగుమతులు

బర్మా, సయాము దేశములనుండి యిపుడు యిండియాకు బియ్యమును తెప్పించుటకు వీలు లేకుండున కలిగిన లోటునంతను గూడ పూర్తిచేయుటకు కావలసిన ధాన్యమునంతను యిండియాలోనే పండించుటకు భూములు యింకను చాల హెచ్చుగా కావలెను గాని యింతకంటె హెచ్చుగా భూములు లభించవు.

ఎరువులు

బియ్యములోటును పూర్తి చేయుటకు యితర ధాన్యములను పండించవచ్చును. తగినంత మంచి యెరువు లభించినయెడల 100 కి 25 వంతులు హెచ్చుగా ధాన్యము పండించవచ్చును. ఇండియాలో దొరుకుచున్న యెరువు చాల తక్కువగానున్నది. ప్రస్తుత పరిస్థితిలో విదేశములనుండి యెరువులు మిక్కిలి హెచ్చుగా తెప్పించుటకు వీలులేదు.

ప్లానింగు

ముందుగా ప్లానింగు జరిగినదేగాని అన్ని పంటలనుగూడ హెచ్చించుటకు వీలుండదు గనుక ముందు రానున్న కాలములో అట్టి ప్లానింగును సిద్ధపరచవలెనని యిండియా దొరతనమువారు రాష్ట్రీయ ప్రభుత్వముల కన్నిటికిని వ్రాసిరి. ఏపరుకు యెంత హెచ్చుగా పండవలసినదియును గూడ యిండియా దొరతనములవారే నిర్ణయించుచున్నారు. ఈ మొత్తములనుబట్టి ప్లానింగుసిద్ధపరచబడును.

రాష్ట్రములకు ధనసహాయము

రాష్ట్రీయ దొరతనములవారు తమ స్వంత వ్యయములమీదనే తగిన యేర్పాటులను చేసెదరని సెంట్రలు గవర్నమెంటువారు రాశించుచున్నారు. కాని ఇదివిమిక్కిలిముఖ్యమైన విషయము గనుక తమ కితర విషయములలో వ్యయములు చాల హెచ్చుగానున్నప్పటికిని, ఈ యేర్పాటులను చేయుటకు ఏ రాష్ట్రీయ దొరతనములవారికైనను ధనము లేకపోయినను వారికిష్టము లేకపోయినను వారికి యిందునిమిత్తము కావలసిన ధనసహాయమును చేయుటకుగూడ యిండియా దొరతనమువారు సిద్ధముగానే యున్నారు. వారికి తాత్కాలిక ఆర్థికసహాయపు బదుళ్లు యివ్వబడును దీనిలోనుండి రాష్ట్రీయ

ధనలక్ష్మి, జయలక్ష్మి కంపెనీల కేసులు

అప్పీలులో తీర్పులు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జనవరి 12:—

శ్రీ జయలక్ష్మీ పాలసీకంపెనీ కేసు అప్పీలులోగుంటూరు సెషన్సుజడ్జి శ్రీనివాసన్‌గారు నిన్న తీర్పుచెప్పుచు వీచా కాశీ విశ్వనాథశాస్త్రిపైక్రిందికోర్టువారువిధించిన శిక్షను ఖాయపరచిరి. గుంటూరు వకీలగు దేవరగారిని న్యాయమూర్తి విడుదలచేసెను.

శ్రీవెంకటేశ్వర పాలసీకంపెనీ కేసుఅప్పీలులో న్యాయమూర్తి దేవరుగారిని మరిముద్దరినివిడుదల చేసెను.

శ్రీ ధనలక్ష్మి పాలసీకంపెనీ కేసు అప్పీలులో కాతా రామచంద్రయ్యగారిపై క్రిందికోర్టు విధించినశిక్షను న్యాయమూర్తి ఖాయపరిచెను.

ఈ మూడు కేసులలోను ముద్దాయి లందరికిని క్రింది కోర్టువారు 2 సం॥ చొప్పున శిక్ష విధించి యుండిరి.

దొరతనములవారు వ్యవసాయదారులకు తక్కావీ బదుళ్లనిచ్చెదరు. తగిన యెరువులను మంచిరకము విత్తనములను విస్తారముగా కొని వ్యవసాయదారులకు సప్లయిచేసెదరు.

తెలుగు సంవత్సరాది

వబ్లికు సెలవుదినములను దిమినహాయించుట

మదరాసు, జనవరి 12:— ప్రభుత్వంవారు యీ వత్సరం సెలవు దినములు తగ్గించిరి. వారు సెలవుదినములుగ ప్రకటించిన జాబితాలో అరవసంవత్సరాది నుంచి, తెలుగు సంవత్సరాది పడుగను మాత్రం తొలగించిరి. సెగోషియబులు ఇంస్ట్రుమెంటు చట్టం 25 వ సెక్షనుప్రకారం ఆదివారాలు కాక యీ దినవు లేదీం సెలవు దినములుగ ద. ఇం. వాణిజ్య సంఘంవారు ప్రకటించి సభ్యులకు తెలియజేసిరి.

జనవరి 1 ఇంగ్లీషు సంవత్సరాది, 14 పొంగలు.

మార్చి-4 మహాశివరాత్రి, 19 - మిలాడినబి.

ఏప్రిలు-14 తమిళసంవత్సరాది, 23-గుడు ఫ్రైడే, 24-ఈస్టరు.

జులయి - 1 అర్థ సంవత్సరం లెక్కల ముగింపుదినం.

ఆగస్టు-24 శ్రీజయంతి.

సెప్టెంబరు-8 వినాయకచవితి. 29-మహాళియ అమావాస్య.

పిల్లల జ్వరబిళ్లల సమస్త వ్యాధులు పారదోలి బలమిచ్చునది.
గోపాల్సు పౌదిన
1ఔ॥ రు. 1/9/-, ½ఔ॥ రు. 1/-, 1 డ్రాం అ. 5.
సవామేహమును నిర్మూలించబడియుండి
గోపాల్సు అంబరుపిల్సు
5 మాత్రలు రు. 25/-, 7 మాత్రలు రు. 25/-,
10 మాత్రలు రు. 25/-, 75 మాత్రలు రు. 25/-
ధన్వంతరి ఔషధాలయము, బెజవాడ.
కవిరాజ ఎ. యస్. రావు.

కృష్ణాజిల్లా యేజన్సీ:—పంతదార కన్నయ్య (బెజవాడ)

అజీర్ణము - వాంతులు
అజీర్ణము, పైత్యము, వాంతులు మొ॥ వాటిని వారించి జీర్ణశక్తిని కలిగించుటకు
మహాఖండార్ధిక లేహ్యం
15 తూ॥ డబ్బి రు 1/-. వి. పి. రు 0-7-0
పి. శి. ఏ. అండ్ కంపెనీ, 6
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

అక్టోబరు 1 రంజాన్, 7-ఆయుధపూజ 28 దీపావళి.

డిశంబరు 8-బక్రీదు. 25-క్రిస్టమసు.

దీనిబట్టి తురకపండుగలు మూడింటికి, అరవపండుగకు సెలవిచ్చి తెలుగువారి పండుగకు మాత్రం సెలవివ్వలేదని స్పష్టమగుచున్నది.

వరులు కావలెను

బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ బాలికలు 7 గురు. 18 సం॥ లోపు. పునర్వివాహమునకు గలరు. వివరములకు పోస్టులు స్టాంపులు పంపుడు. వేలూరి వేణుగోపాలమూర్తి, సునుపూడి, భీమవరం.

స్త్రీలకు ఆరోగ్యమును సౌఖ్యజీవనమును
నుట్టు నొప్పి, క్రమము తప్పి బహిష్టు అగుట, తెలుపు, ఎరుపు, హిస్టీరియా నివారణ అగుటకు
వాంతిలోక
శాంతిపురం, తణుకు పో॥ గో॥ జిల్లా.
సోల్ ఏజంట్సు:
శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు.

మీ నరాలకు మంచి రకం సిగరెట్టు అవసరం-
అందుకని—యెప్పుడూ
పాసింగ్ షో
కాల్చండి
బంగారంవంటి రంగు,
బంగారంవంటి
సుకు



పాసింగ్ షో సిగరెట్లు నాణ్యంలో పరిపూర్ణత హెచ్చుపరిమాణంవరకు చేయబడినవి—అందుచేతనే వాటిపొగ మీ కంఠమాయి గొల్పుతుంది. అవి మీ నరాలను నిశ్చలపర్చి, మీరు యెక్కువ ఉత్సాహంగా పనిచేయునట్లు సాయపడును. ఇవ్వాళే పాసింగ్ షోకు మారండి.

2½ అణాలకు పది

PSC/77

India needs Trained Technicians

MILITARY successes are due as much to the 'men behind the scenes' as to those 'up front' .... to the qualified technicians, the skilled ground crews and the trained artisans who are *vital* to mechanised warfare. Such men are indeed the backbone of the nation for it is to them that India will look in the great Industrial era which will follow the havoc and devastation of the war.

For after Victory is won India will find herself in ever-growing importance in world trade and commerce ... her new Industries will develop and expand and her air communications will cover a wider territory than ever before.

PREPARE NOW FOR YOUR PLACE IN POST-WAR PROSPERITY

The Indian Air Force needs men NOW; to receive training and become skilled technicians in the workshops on which the flying men depend. The men needed must be between 18 and 38 years of age. Physical fitness is necessary but the standard is not as high as is required of flying ranks. No qualifications are necessary other than a sound all-round education up to Matric level and a knowledge of English, but experience in any particular trade is an advantage.

Pay is good from the word 'go': during preliminary training a recruit receives from Rs. 40/- to Rs. 60/- per month according to his qualifications, plus free food, lodging and clothing.

Trades in the I.A.F. are many and varied and a man may choose to be a fitter, an armourer, an instrument repairer; or a photographer, etc. with pay rising to a possible Rs. 265/- per month, plus allowances. The more adventurous can, if they wish, volunteer as Air-gunners.



THIS IS YOUR CHANCE

Here is your chance to learn NOW the work you will want to do after the war. It's a *man's* life in the I.A.F. with interesting work and quick advancement to those with aptitude. Join today the ranks of the foremost citizens of tomorrow.

Apply to any of the following Technical Recruiting Offices:

NORTHERN AREA
30, Davis Road, Lahore.
Jamrud Road, Peshawar Cantt.
125, Market Road, Rawalpindi.
No. 2 Civil Lines, Sargodha.
Jada Road, Jhelum.
No. 1, Cantonment, Jullundur.
32, Alexander Road, Near Butchery, Ambala Cantt.
1011, Fowler Lines, Karachi Sadar.
Opposite Supply Dept., Campbellpore.
Sheeshank Road, Ludhiana.
c/o The Administrative Commandant, Quetta.
Bungalow No. 12, Near Bhai Band Club, Hyderabad.
Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachery Road, Sialkot.
Hoti House, Abbottabad.

EASTERN AREA
Hazratganj, Lucknow.
No. 1, Lothian Road, Kashmere Gate, Delhi.
3, May Road, Hastings, Calcutta.
Tan Bazar Road, Narayanganj.
Exhibition Road, Patna.

SOUTHERN AREA
Cornwallis Barracks, Trinity Road, Bangalore.
Pudupet Lines, Pudupet, Mount Road, P. O. Madras.
Trichy Road, Coimbatore.
Madura Road, Trichinopoly.
Bharat Building, Railway Station Road, Trivandrum.
Congress Office Road, Governorpet, Bezwada.

WESTERN AREA
Staunton Road, Poona.
Esplanade Maidan, Dhobi Talao, Bombay 1.
Assembly Rest House, Nagpur.
Lal Darwaza, Mirzapur Road, Ahmedabad.
Old Telegraph Office, Bungalow No. 39, Belgaum.

గర్భినోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. పలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.



కాకససులో రష్యనుల ముఖ్యవిజయములు

జార్జెవెస్కయా, మినరాల్నీ వాడీలు పట్టుపడినవి

రాస్టావువంకకు రష్యను గమనము మందగించినది

రష్యను బలాధిక్యమును జర్మను లంగీకరించుట

మాస్కో, జనవరి 11:—

కాకససులో చాలాముఖ్యమైనపట్టణములు రష్యనులవశ మయ్యెను. జర్మనులు క్రొత్తసేనలను తెచ్చి నిరోధించుటవల్ల తూర్పువండి రాస్టావువంకకువచ్చు రష్యనుసేనల గమన వేగము కొంతతగ్గెను.

కాకససు రంగం

రష్యను ప్రకటనలో ఇట్లుకలదు:—

"కాకససు తూర్పుభాగమున పియాటిగార్స్కా, జార్జెవెస్కు, మినరాల్నీవాడి, కిస్లోవాడస్కు, బుడెనొవస్కు, అపిలుకాక్, ఆర్కన్జల్స్కయా, అలెగ్జాండ్రవస్కయా, కారామియెక్, ఉడెనావస్కు, వినోగ్రాండ్నయా, బారియాటిన్స్కు, గోర్యాచివోడ్స్కయాస్లాబోడా, నొవోగ్రిగార్యెవస్కయా, ప్రొస్కోవెయా, కాన్స్టాంటినోవ్కా, ఇలోవాయస్కిజిన్మ, రస్కీ, నోవాలాబిన్స్కు-నుమే మాక్రమించితిమి.

తీవ్రమైన పోరాటము

జార్జెవెస్కు - బుడెనావస్కు బ్రాంచి రైలుమార్గమునకు సమముగా పోవు కూమా నది ఒడ్డున యుద్ధము చాలా భయంకరముగా నున్నట్లు వార్త వచ్చెను. జర్మను ఫిరంగిగుండ్లను లక్ష్యముచెయ్యకుండ రష్యనుసేన ఈ నదిని దాటి ఒక ముఖ్యమగు స్థలములో కాలుపెట్టెను.

కాకససు పడమటిభాగం

కాకససు తూర్పుభాగమునుండి కాకససు పడమటిభాగమునకు పారిపోవ లచు శత్రుసేనలకు కాకససు పడమటిభాగమున దొంగదెబ్బగా పోరుచున్న రష్యను గొరిల్లాసైనికదళములు అడ్డుతగులుచున్నవి. ఈసైనికదళము లొకచోట వందమంది శత్రుసైనికులను చంపెను. ఇంకొకచోట వంతెన పడగొట్టి జర్మనుసైనికులతో నిండిన రైలు క్రిందపడునట్లు చేసెను.

సాల్స్కును రష్యనులు సమీపించుట

స్టాలిన్గ్రాడు రంగంలో స్టాలిన్గ్రాడుకు నైరృతిగానున్న కాటల్నికోవో ప్రదేశము నుండి బయలుదేరి కాకససు పడమటి భాగమున గల టిఖారెట్స్కవంకకు వచ్చు రష్యనుసేన మరికొన్ని గ్రామములను పట్టుకొని సాల్స్కుకు ఇంకను సమీపమునకు వచ్చెను. మజ్దాకుప్రాంతమునుండి వాయవ్యముగాపోవు రైలుమార్గమును స్టాలిన్గ్రాడు నుండి నైరృతిగా క్రాస్నొడారుకు పోవు రైలుమార్గమునుకలియుచోటేటిఖారెట్స్కు

కాకససు తూర్పు పడమర భాగములలో పరిస్థితులు పైరీతిగానున్నట్లు నేను వచ్చిన వార్తలలో కలదు. స్టాలిన్గ్రాడురంగములోని కలాముక్ ప్రదేశమునుండి వచ్చిన రష్యనుసేనయు, మజ్దాకు చుట్టుప్రక్కల పట్టణములను జయించి ఉత్తరముగా పోవు రష్యనుసేనయు కాకససు తూర్పుభాగమున ఒండొంటికి 30 మైళ్ల దూరములో నున్నవని రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

రాస్టావురంగం

సాల్స్కునుండి రాస్టావువరకు రష్యను లాక్రమించినచో, కాకససులోని జర్మను సేనలు ఉత్తరముగా పారిపోవుటకు వీలుండదు కనుక అట్టిస్థితిగతు లేర్పడకుండ నివారించుట జర్మనుల ముఖ్య లక్ష్యము. అందుకై జర్మనులు క్రొత్తసేనలు తెప్పించి సాల్స్క-రాస్టావు బ్రాంచి రైలుమార్గము మీదుగా రాగల రష్యను సేనను, పడమరగా తిరుగు డాన్నదియొక్క ఉత్తరతీరము మీదుగావచ్చుచున్న రష్యనుసేనను నిలువరించునిమిత్తమై నిలిపిరి. ఇందువల్ల డాన్ ఉత్తరతీరమున రాస్టావువంకకు రష్యను పురోగమనము ఆగిపోలేదుగాని పురోగమన వేగము కొంతవరకు తగ్గినది. రెండువేల మంది జర్మను సైనికు లిచ్చటహతులైరి. రాస్టావుకు తూర్పున 3లక్షల శత్రుసేనకలదు. రాస్టావువరకు రష్యనుసేన త్రోసికొని రాగలిగినచో, కాకససులోని జర్మను సేనయే కాక ఈమూడులక్షల సేనకూడ చుట్టుముట్టబడును.

రష్యాకు యుద్ధసామగ్రి

మొట్టమొదట పంపుటకు అమెరికా ఏర్పాటు

వాషింగ్టను, జనవరి 11:—

యుద్ధసామగ్రిని పంపుటలో రష్యా అవసరములను మున్ముందుగా అమెరికా సంయుక్తరాష్ట్రములు గమనించు నని ఇంటీరియర్ శాఖామాత్యులగు ఇక్స్ గారు చెప్పిరి. వారికి యూజ్వెల్టు గా రీవిధముగా ఉత్తరువు చేసిరి.

చైనాతో ఒడంబడిక

(1-వ పేజి తరువాయి)

కొనగలవు. చైనా ప్రభుత్వము కోరినచో ఇంకను ముందుగానే అట్టి ఒడంబడిక కుదురుటకై యత్నములు ప్రారంభించవచ్చును."

చైనా-అమెరికా ఒడంబడిక

అమెరికా సంయుక్తరాష్ట్రములు గూడ చైనాతో సరిగా ఇట్టి ఒడంబడికనే గావించుకొన్నది. చైనా-బ్రిటను ఒడంబడిక చుంకింగులోను, చైనా-అమెరికా సంయుక్తరాష్ట్రముల ఒడంబడిక వాషింగ్టనులోను నేడు సంతకమయ్యెను.

బ్రిటిషు అధినివేశముల వైఖరి

బ్రిటను చేసికొన్న ఒడంబడిక వంటి ఒడంబడికలను చైనాతో బ్రిటిషు అధినివేశదేశములు కూడ చేసికొనగలవు.

హాంకాంగునివయం లేదు

హాంకాంగు నివయము ఒడంబడికలో లేదు.

చైనాలో బ్రిటిషువారిపైనను అమెరికనులపైనను సర్వాధికారములు ఇక చైనా ప్రభుత్వమువారి కుండును. బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు చైనాలో చైనా ప్రభుత్వముయొక్క సంపూర్ణాధికారములను ఎల్లెడలను గుర్తించినట్లయినది. ఈచర్య పరస్పర స్నేహాభివృద్ధికి దారిచూపును.

రూజువెల్టు సందేశం

(1-వ పేజి తరువాయి)

ను. అమెరికాప్రజలు అనవసరమగు ఖర్చులను తగ్గించుకొని, నిరాడంబరముగా జీవించుటవల్లనే మనము ఈ యుద్ధములో సర్వశక్తుల పోరాడగలము. అనవసరమైనవానిని విసర్జించుటవల్ల మనకు కావలసినవస్తువు లందరికిని లభించునవకాశము కలుగును. కొరతగా నున్న వస్తువులు అందరికి అందుబాటులో నుండుటకుగాను వస్తువులను మనము కొలత ప్రకారమిచ్చుచున్నాము. కొలతప్రకారమిచ్చుటవల్ల వస్తువులనినియోగము తగ్గుట మాత్రమేగాక, అత్యావసరమగు సరుకులు ప్రజలకందరికిని లభించునవకాశము కలుగును.

ధరలు పెరుగకుండ చూచుట

ప్రజలు కొనగల ధరలకు జీవితమునకు అవసరమగు వస్తువులు వారికి లభించునట్లు మనము చూడవలెను. లేదా కొన్నివస్తువులు ప్రజలకు అందనే అందవు. ఇందు విషయమై కొన్ని చర్యల కైకొంటిమి. అవి ఫలప్రదమగునని ఆశించుచున్నాను. యుద్ధపరిస్థితులలో లాభములు, కూలి, వ్యవసాయమువలన ఆదాయము పెరిగినది. కాని యిట్లు పెరుగుటవల్ల పౌరులకు కావలసిన ఆహారపదార్థములు దొరుకుటగా లభించుట లేదు. కొరతగానున్న వస్తువులధర పెరుగుట మాత్రము సంభవించుచున్నది. ధరలు విపరీతముగా పెరుగకుండ చేయవలెనన్న, రాబడులు స్థిరముగానుండునట్లుచేయవలెను. బాగుగా ధనవంతులుగా నుండి, వస్తువులను హెచ్చుగాకొనగలవారిపై ఎక్కువపన్నులు గూడ విధింపవలెను. ప్రజలు ద్రవ్యము కూడబెట్టుకొనుటకు అవకాశములు కలిగింపవలసియున్నది. ఇందుకై కాంగ్రెసువారు తగినశాసనము గావింతురని నేను నమ్ముచున్నాను.

ఇందువలన మనము కొనువస్తువులకు ద్రవ్యము చెల్లింపగలుగుట మాత్రమేగాక, నుండేర్పడనున్న శాంతిసమయమున మనము మన పిల్లలు సుఖముగాజీవించు అవకాశము కలిగించిన వారగుదుము.

ఆదాయం

1944 ఆర్థిక సంవత్సరములో అన్ని బాపతులలోను వసూళ్లు 3500 కోట్ల డాలరులుగా నుండునని అంచనా వేయబడుచున్నది. 1940 సం॥ వసూళ్ల కిది ఆరురెట్లు. కాని ఖర్చులుగూడ యింతకంటె త్వరగా పెరిగిపోవుచున్నవి. 1944 సం॥లో పన్నులవలనను, ఖర్చులు తగ్గించుటవల్లను 1600కోట్ల డాలర్లను యింకామనము వసూలుచేయ ప్రయత్నింపవలెను. 1944 సం॥ వసూలగు ద్రవ్యము ఫెడరల్ ఖర్చులో 100కి 34వంతులు మాత్రమే యైయున్నది. ఈ సందేశములో నేనుసూచించు ఉద్దేశ్యమును అమలుచేయుచో తక్కిన 66 వంతుల ద్రవ్యముగూడ మనము వసూలు చేయగలుగుదుము.

ఋణము

యీ ఆర్థిక సంవత్సరాంతమున అమెరికా ఋణము 13500 కోట్ల డాలర్లుగా నుండును. 1944 జూన్ 30 తారీఖు కిది 21000 కోట్లగును. ప్రస్తుతము మనము చేయగల ఋణపరిమితిని హెచ్చింపవలెనని కాంగ్రెసువారు కోరబడుదురు. ఎక్కువ ఋణము చేయుచో మనము తీర్చగలము. అమెరికా దేశము తన అప్పుల నన్నిటిని తీర్చగల స్థితిలో నున్నది.

బీదతనము లేకుండచేయుట

విజయమునకు సన్నాహము చేయుట యన ప్రపంచము యిప్పటికంటె సుఖముగా నుండుటకు బునాదులు వేయుటయై యున్నది. మనదేశము, ఇతర దేశములు విస్తారముగా సరుకులు తయారు చేయగలిగి యున్నవని స్పష్టమైనది. ఎవ్వరికి బీదతనముండరాదను సిద్ధాంతము కేవలము అనాచరణీయమగు సిద్ధాంతము మాత్రమే గాదు. విజయముకలిగి, ఇతరులవల్ల భయము తొలగినప్పుడు ఎవ్వరికిని బీదతనము లేకుండచేయుట సాధ్యమగును. స్వేచ్ఛాయుతమగు సాంఘికవ్యవస్థలో తమకుభద్రత, మంచి అవకాశములు నుండవలెనని సైనికులు, యుద్ధ పరిశ్రమలలో పని చేయువారు కోరుచున్నారు. ఆర్థిక స్థిరత్వమేర్పరుచు పనులవలన యుద్ధానంతర పునర్నిర్మాణము సుకరమగును. పన్నులు హెచ్చించుటవల్లను, ఖర్చులు తగ్గించుటవల్లను ఋణములు హెచ్చకుండనుండుట మాత్రమేగాక ధరలు స్థిరముగానుండుటకు వీలగును. వడ్డీచెల్లింపవలసిన ఋణము హెచ్చుగానుండుటచేత పన్నులు యుద్ధమునకు పూర్వమున్న స్థితికి రావు. కాని ఆర్థిక వ్యవస్థయొక్క బునాదులు గట్టివిగానున్నచో పన్నులు చాలవరకు తగ్గించుట మాత్రమేగాక, మానవకోటికి భద్రతకలుగజేయుటకు గూడ అవకాశముకలుగును.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.
తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
కేటలాగు ఉచితము.



ఒకప్పు చక్కని కాఫీకాగని టీకాగని విరామములేని రోజును ప్రారంభించడములో యెంతో వ్యత్యాసం వుంది.—నిద్రమత్తును పోమరితనాన్ని తరిమివేసి మీశక్తికి కొంత ఉపాధిస్తుంది. కానే టప్పుడు తప్పకుండా నరసూస్‌నే కొనండి—అది యేప్పుడూ మంచిది.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

సరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.

MNK. 10. TG.

రానున్న ప్రమాదముల గురించి, నేడు దేశమంతయు అప్రమత్తతతో నున్నది. అవసరమగు జాగ్రతలు తీసుకొనబడు చున్నవి. మీప్రాణమును, మీకుటుంబమును రక్షించుకొనుటకు తగుజాగ్రతలు తీసుకొనుచున్నారా?

అత్యవసర వేళలో మీరు ఎవరెడి బ్యాటరీలు అమర్చబడిన ఒక ఎవరెడి ఫ్లాష్‌లైటుపై నాధారపడియుండవచ్చును. యెప్పుడూ ఒక ఎవరెడి బ్యాటరీల సెట్టును దగ్గరుంచుకొని సిద్ధముగానుండుడు!

Buy DEFENCE SAVINGS CERTIFICATES
EVEREADY
TRADE-MARK
FLASHLIGHTS, BATTERIES & BULBS
N.122
MADE INDIA STRONG
అవిదేర్పుకాలము పనినిమ్మును



Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.